# 8. వ్యవసాయం




1. ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి ఉద్దేశించిన నూతన వ్యవసాయ పద్ధతిని **హరిత విప్లవం** అంటారు.
2. జూన్ నుండి అక్టోబర్ వరకు గల పంటకాలాన్ని **ఖరీఫ్** అంటారు.
3. నవంబరు నుండి మార్చి వరకు గల పంటకాలాన్ని **రబీ** అంటారు.
4. వేసవి పంట కాలాన్ని **జయాద్** అంటారు.
5. నల్లరేగడి నేలలు **ప్రత్తి** పంటకు అనుకూలం.
6. సహజ రబ్బరు వృక్షాలు పెంపకం **కేరళ** రాష్ట్రంలో ఎక్కువగా వుంది.




7. **శ్వేత విప్లవం** అంటే వివిధ పథకాల ద్వారా పాల ఉత్పత్తిని పెంచడం.
8. **ఆపరేషన్ ఫ్లడ్** ప్రాజెక్టు వల్ల పాల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది.
9. ఆపరేషన్ ఫ్లడ్ ప్రాజెక్ట్ ప్రారంభమైన సంవత్సరం **1970.**
10. ప్రపంచ పాల ఉత్పత్తిలో భారతదేశం **2 వ** స్థానంలో ఉంది.
11. వరి పంటను ఎక్కువగా పండించు రాష్ట్రం **పశ్చిమబెంగాల్.**
12. భారత ఆర్థిక వ్యవస్థకు **వ్యవసాయం** వెన్నుముక వంటిది.



13. జాతీయాదాయంలో వ్యవసాయ రంగం వాటా **30%.**
14. జనుము ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో గల రాష్ట్రం **పశ్చిమ బెంగాల్.**
15. తేయాకు పంటకు **వెచ్చటి తేమతో కూడిన ఉష్ణమండల** శీతోష్ణస్థితి కావాలి
16. కాఫీ పంటకు **వెచ్చటి ఆర్ధ్ర ఉష్ణమండల** శీతోష్ణస్థితి అవసరం.
17. హరిత విప్లవం ప్రధాన ఉద్దేశ్యం **ఆహార ధాన్యాల** ఉత్పత్తిని పెంచడం.
18. **నీలి విప్లవం** అంటే వివిధ పథకాల ద్వారా చేపల ఉత్పత్తిని పెంచడం.




19. జొన్న, రాగి, మొక్కజొన్న, సజ్జలను **చిరు** ధాన్యాలు అంటారు.
20. పొగాకు ఉత్పత్తిలో ప్రథమస్థానంలో గల రాష్ట్రం **ఆంధ్ర ప్రదేశ్.**
21. వ్యవసాయంలో అధిక వాటా **ఉత్పాదిత** వస్తువులు ఆక్రమిస్తున్నాయి.
22. భారతదేశంలోని సగటు భూకమతం **1.7** హెక్టార్లు.
23. తేయాకు పంటలో ప్రథమ స్థానంలో గల దేశం **భారతదేశం.**
24. భారత దేశంలో ఎక్కువగా చేపలు సేకరించే తీరం **పశ్చిమ తీరం.**




25. వ్యవసాయ ఆధునీకరణ అనగా **విస్తృత వ్యవసాయం** లేదా **సంకర జాతి** వ్యవసాయం.
26. భారతదేశంలో వ్యవసాయం ప్రధానంగా **ఆహార** పంటల నమూనా.
27. డెల్టాలు, నదీలోయలలో ఎక్కువగా పండే పంట **వరి.**
28. గిరిజన వ్యవసాయాన్ని **పోడు వ్యవసాయం** లేదా **విస్తాపనా వ్యవసాయం** అని కూడా అంటారు.
29. పంటల అంతర భాగంలో పండించే పంటలను **అంతర పంటలు** అని అంటారు. ఉదా: పప్పు దినుసులు.




30. **చెరకు** ఉష్ణ మండల పంట మరియు వాణిజ్య పంట.
31. ఉప్పు కయ్యలలో చేపలు పట్టుట **నదీముఖ ద్వారాల** మత్స్యగ్రహణంలో ఒక భాగం.
32. హరిత విప్లవం **పత్తి** పంట దిగుబడిని పెంచలేదు.
33. **NDDB:** National Dairy Development Board
    జాతీయ డైరీ అభివృద్ధి బోర్డు.
34. **SFDA :** Small Farmers Development Agency
    చిన్నరైతుల అభివృద్ధి సంస్థ.




35. **MFALS :** Marginal Farmers & Agricultural Labourers Scheme
    ఉపాంత రైతుల, వ్యవసాయ కూలీల అభివృద్ధి సంస్థ.
36. వరి **ఖరీఫ్** కాలపు పంట. గోధుమ **రబీ** కాలపు పంట.

## ప్రశ్నలు – జవాబులు

**1. భారతదేశంలో ప్రధాన పంట ఋతువులు ఏవి?**

**జ. భారతదేశంలోని ప్రధాన పంట ఋతువులు**

భారతదేశంలో ప్రధాన పంట ఋతువులు మూడు. అవి




1. ఖరీఫ్ **–** జూన్ నుండి అక్టోబర్ వరకు– నైరుతీ ఋతు పవన కాలం – వరి.
2. రబీ – నవంబర్ నుండి మార్చి – శీతాకాలపు పంట ఋతువు – గోధుమ.
3. జయాద్ – ఏప్రిల్ నుండి జూన్ – వేసవి పంట ఋతువు – ప్రొద్దుతిరుగుడు.

**2. ఆహార పంటలు అనగానేమి? ఉదాహరణనిమ్ము.**

తృణ ధాన్యాలు, చిరు ధాన్యాలు, పప్పు దినుసులను ఆహార పంటలు అంటారు.

1. తృణ ధాన్యాలు : వరి, గోధుమ, బార్లీ, యవలు.
2. చిరు ధాన్యాలు : జొన్న, సజ్జ, మొక్కజొన్న, రాగి.
3. పప్పు దినుసులు: కంది పప్పు, ఉద్దిపప్పు, పెసర పప్పు, శెనగ పప్పు, ఉలవలు.



**3. వ్యాపార పంటలు లేక వాణిజ్య పంటలు అనగానేమి? ఉదాహరణ నిమ్ము.**

జీవనానికి కాక అధిక లాభార్జన కోసం పండించే పంటలను వాణిజ్య పంటలు అని అంటారు. ఇవి 3 రకాలు. అవి

1. నార పంటలు – ప్రత్తి, జనుము.
2. తోట పంటలు – టీ, కాఫీ, చెరకు, రబ్బరు.
3. మత్తును కల్గించే పంటలు – పొగాకు.



భారతదేశంలో హరిత విప్లవ పితామహుడు
**M. S. స్వామినాథన్**

**4. హరిత విప్లవం అనగానేమి? దాని ఉద్దేశాలు ఏవి?**

జ. **హరిత విప్లవం**

1. ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి ఉద్దేశించిన నూతన వ్యవసాయ పద్ధతులను హరిత విప్లవం అంటారు.
2. 1960 మధ్య శకంలో నూతన సాంకేతిక పద్ధతులు, మెరుగైన నీటి నిర్వహణ పద్ధతులు మొదలగు వాటితో వ్యవసాయ రంగంలో ఆహార పంటల ఉత్పాదకత పెరిగింది.
3. ఈ కాలాన్ని హరిత విప్లవంగా వ్యవహరిస్తారు.




**దాని ఉద్దేశాలు:**

1. ఆహార కొరతను తీర్చడం.
2. పౌష్టికాహార లోపాన్ని అధిగమించడం.
3. వ్యవసాయ వనరులను సమర్థవంతంగా వినియోగించడం.
4. జీవన ప్రమాణాన్ని పెంచడం.
5. గ్రామీణ ప్రాంత వ్యవసాయ పేదరికాన్ని తొలగించడం.
6. వ్యవసాయ రంగంలో స్థూలమార్పులు తీసుకురావడం.
7. దేశ సంపూర్ణాభివృద్ధికి దోహదం చేయడం.



భారతదేశంలో శ్వేత విప్లవ పితామహుడు
**వర్గీస్ కురియన్**

**5. శ్వేత విప్లవం అంటే ఏమిటి?**

1. పాల ఉత్పత్తిని పెంచడానికి ఉద్దేశించిన పథకమే శ్వేత విప్లవం.
2. దీనినే ఆపరేషన్ ఫ్లడ్ ప్రాజెక్టు అని అంటారు.
3. దీనిని 1970లో ప్రారంభించినారు.

**6. నీలి విప్లవం అంటే ఏమిటి?**

జ. చేపల ఉత్పత్తిని పెంచడానికి ఉద్దేశించిన పథకమే నీలి విప్లవం.

**7. జంతు సంపద అనగానేమి ?**

జ. గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, గుర్రాలు, ఒంటెలు, కోళ్ళు మొదలుగు వాటిని జంతుసంపద అంటారు.



రేప్ సీడ్

**7. సముద్రంలో చేపలు పట్టుట పశ్చిమ తీరంలోఎందుచేత ఎక్కువగా జరుగుతున్నది?**

1. పశ్చిమ తీరం విశాలంగా ఉంటుంది.
2. ఈ ప్రాంతపు నీటిలో ఫాస్పేటు, నైట్రేటు ఎక్కువ.
3. అందువల్ల పశ్చిమ తీరంలో చేపలు బాగా పెరుగుతాయి.
4. సముద్రంలో చేపలు పట్టుట పశ్చిమ తీరంలో 75% జరుగుతున్నది.





**జనుము**



K. S. BOOKS BY K. SURESH - 9441775926

**8. భారతీయ వ్యవసాయ లక్షణాలను వివరించండి?**

**జ. భారతీయ వ్యవసాయ లక్షణాలు**

1. భారతదేశంలో మూడు ప్రధాన పంట ఋతువులు కలవు.
   అవి 1. ఖరీఫ్, 2. రబీ, 3. జయాద్.
2. భారతదేశంలోని పంటలు రెండు రకాలుగా కలవు.
   అవి 1. ఆహార పంటలు, 2. వాణిజ్య పంటలు.
3. భారతదేశంలోని వ్యవసాయం పూర్తిగా వర్షాధారం.
4. వ్యవసాయం ఋతుపవనాలపై ఆధారపడి ఉంది.
5. సేద్యపు భూమిలో 33% భూమికి మాత్రమే నీటిపారుదల సౌకర్యం ఉంది.
6. భారతదేశంలో భూకమతాలు చిన్నవి. సగటు భూకమతం 1.7 హెక్టార్లు మాత్రమే.
7. అధిక జనాభా వల్ల రెండు లేక మూడు పంటలు పండిస్తున్నారు.
8. తేయాకు, రబ్బరు, కాఫీ వంటి తోట పంటలను పండిస్తున్నారు.
9. ప్రత్తి, పొగాకు, జనుము వంటి నగదు పంటలను పండిస్తున్నారు.
10. ఆధునిక వ్యవసాయం కూడా అమలులో ఉంది.
11. భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తి సామర్థ్యం తక్కువ.
12. వ్యవసాయంపై ఆధారపడిన వారు ఎక్కువ.
13. యంత్రాల ఉపయోగం తక్కువ.
14. సంవత్సరం పొడవునా పంటలు పండించటానికి పరిస్థితులు అనుకూలంగా లేవు.










**9. భారత దేశంలో వ్యవసాయ ప్రాముఖ్యతను వర్ణించుము.**

**జ. భారత దేశంలో వ్యవసాయ ప్రాముఖ్యత**

1. భారతదేశంలో మూడింట రెండు వంతుల మందికి వ్యవసాయం ప్రధానవృత్తి.
2. గ్రామాలలో 75% మందికి వ్యవసాయమే ప్రధాన ఆదాయ మార్గం.
3. జాతీయాదాయానికి వ్యవసాయమే మూలాధారం.
4. జాతీయాదాయంలో వ్యవసాయ రంగం వాటా 30%.
5. భారతదేశంలో వ్యవసాయం ప్రధానంగా ఋతుపవనాలపై ఆధారపడి ఉంది.
6. ఆహారమే కాక పరిశ్రమలకు ముడిపదార్థాలను కూడా వ్యవసాయమే అందిస్తున్నది.
7. వ్యవసాయం ద్వారా విదేశీమారక ద్రవ్యం కూడా లభిస్తోంది.
8. వ్యవసాయం భారతీయుల ప్రధాన వృత్తే కాక భారతీయుల జీవన సంస్కృతి కూడా.



**10. భారతీయ వ్యవసాయం ఎదుర్కొంటున్న సమస్యలేవి?**

**భారతీయ వ్యవసాయం ఎదుర్కొంటున్న సమస్యలు**

1. అనిశ్చిత వర్షపాతం.
2. మృత్తికా క్రమక్షయం.
3. చిన్న భూకమతాలు.
4. విస్తాపనా వ్యవసాయం.
5. నిరక్షరాస్యులైన రైతులు.
6. ఎరువుల్ని తగిన విధంగా వాడకపోవటం.
7. యాంత్రీకరణ జరకపోవటం.
8. నీటి పారుదల వసతుల కొరత.
9. పెట్టుబడి కొరత.
10. సరైన మార్కెట్ వ్యవస్థ లేకపోవటం.



**కందిపప్పు**






**మిన పప్పు(ఉద్దిపప్పు)**



**పెసర పప్పు**



**రబ్బరు**



**కాఫీ**



**పామోలిన్**

K. V. BOOKS BY K. SURESH - 9441775926